బోనాలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

కార్పొరేటర్ రాసూరి సునీత

చెట్టుకొమ్మల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, జూలై 8 : బోనాల ఉత్సవాలకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీతా రమేష్ అన్నారు. బోనాల ఏర్పాట్లలో భాగంగా సోమవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రధానరోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను స్థానిక కార్పొరేటర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజలు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. బోనాల పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆమె తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

సికింద్రాబాద్, జూలై 8:చిలకలగూడ కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని సోమ వారం లెక్కించారు. మూడు నెలల హుండీ ఆదాయాన్ని లెక్కించగా మొత్తం లక్షా ఇరవై నాలుగు వేల మూడు రూపాయలు వచ్చినట్టు తెలిపారు.ఆషాఢ మాసం బోనాల పండు గ సందర్భంగా ఏర్పాట్లను ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి మహేందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు జగన్,దేవేందర్, బీఆర్ ఎస్ నాయకులు సాయి యాదవ్,మురళి పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

- డ్రైనేజీలు పొంగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు
- అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అధికారులతో కలిసినిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు ఆదేశాలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేట్, జూలై 8: బేగంపేట్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అధికారులు గాలికొదిలేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి, బేగంపేట్ జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులతో కలిసి శ్యామ్‌లాల్ బిల్డింగ్, మాతాజీ నగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. మాతాజీనగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పనులు, అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లో ఎక్కడ పడితే అక్కడ డ్రైనేజీలు పొంగుతున్నా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన నాలా అభివృద్ధి పనులను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, నాలా అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు శ్రీహరి, ప్రవీణ్,అధికారులు జీహెచ్ఎంసీ, జల మండలి, ఎలక్ట్రిసిటీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన బీఆర్ఎస్ కార్యకర్త జహంగీర్‌ను తన నివాసంలో ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కాలనీ నివాసితులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట్, జూలై 8 : ఆహ్లాదకర వాతావరణంతో పాటు పర్యావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మొక్కలు నాటి చేతులు దులుపుకుంటే సరిపోదని, వాటి పరిరక్షణ పట్ల కూడా అంతే బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం సనత్ నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్స్‌లో కార్పొరేటర్ లక్ష్మి రెడ్డితో కలిసి మొక్కలు నాటా రు. సనత్‌నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్లలో ఉన్న పార్కుల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కాలనీ నివాసితులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జీవవైవిధ్య విభాగం ఖైరతాబాద్ సర్కిల్ మేనేజర్ జ్యోత్స్న, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, బోగి బాల్‌రాజ్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, కాలనీ నివాసితులు హర్‌పాల్‌సింగ్, రాజు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేవిధంగా తన వంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. సోమవారం మారేడ్‌పల్లి లోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని.. పేద ప్రజల కోసం ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకవచ్చే దిశగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఇన్‌చార్జి తహసీల్దార్ అశోక్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు సి. సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. – మారేడ్‌పల్లి, జూలై 8:

వయోధికుల ప్రత్యేక క్యూలైన్

ఎల్లమ్మ కల్యాణోత్సవంలో భాగంగా 65 ఏళ్ల వయసు పైబడిన వయోధికులకు ప్రత్యేక క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. రాయల సేవా సమితి అధ్యక్షులు ఆర్.సి.కుమార్ చొరవ ద్వారా తమకు అమ్మవారి ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనం లభించడం ఆనందంగా ఉందన్నారు. – అమీర్‌పేట్

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

సీసీ రోడ్డు పనుల శంకుస్థాపనలో అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

.సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, జూలై 8 : ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. సోమవారం తుకారాంగేట్ వెంకట్‌నగర్‌లో సీసీ రోడ్డు, మెట్లదారి నిర్మాణ పనులకు కార్పొరేటర్ జీహెచ్ఎమ్‌సీ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కొంతకాలంగా రోడ్డు, మెట్లదారి సరిగాలేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి సదరు సమస్యను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన పద్మారావు పనుల నిర్వాహణకు కావాల్సిన నిధులను మంజూరు చేయించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎమ్‌సీ ఏఈ వేణు, బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య, వడ్లూరి రవి, అమర్, వసంత, పొన్నా ల రాజు, దేవయ్య, శ్రీ రాములు, రాజు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రెజిమెంటల్‌బజార్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

మారేడ్‌పల్లి, జూలై 8: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. సోమవారం మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్థానికంగా నెలకొన్న ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రెజిమెంటల్‌బజార్‌లో సీసీ రోడ్డు సమస్య దీర్ఘకాలం నుంచి ఉందని, ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఈ ప్రాంతాల్లో పర్యటించి సమస్యను తెలుసుకొని జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి జలమండలి సెక్షన్ మేనేజర్ హకీమ్, జీహెచ్ఎంసీ డీఈ ఆంజనేయులు, ఏఈ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సుదర్శన్,అల్లాడి గౌరీశంకర్, నందికంటి రవి, బాబు రావు, బద్రినాథ్‌యాదవ్, సి. సంతోష్ యాదవ్, నాగేష్ యాదవ్, శ్రావన్, ఏసురత్నం, జీహెచ్ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్ పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాళి

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. ఇటీవల మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మృతి చెందిన విషయం విధితమే. కాగా సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాధికా కాలనీలోని తలసాని శంకర్ యాదవ్ నివాసానికి హర్యానా గవర్నర్ దత్తాత్రేయ చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గవర్నర్ వెంట మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు చీర శ్రీకాంత్, శంకర్ యాదవ్ సోదరులు నర్సింగ్ యాదవ్, మహేష్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్ తదితరులు ఉన్నారు. – మారేడ్‌పల్లి, జూలై 8:

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. సోమవారం భవానీనగర్ నుంచి మహ్మద్‌గూడ వరకు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. స్టాండింగ్ కమిటీలో మంజూరు చేసిన భవానీ నగర్ నుంచి మహ్మద్ గూడ వరకు జరిగే నాలా పనులు సక్రమంగా జరగడానికి ముందస్తుగా పర్యటించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ పనులకు రూ. 9 కోట్ల 50 లక్షలు విడుదల అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు సాయి యాదవ్, మురళి,గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు. – సికింద్రాబాద్

కొత్తరోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూలై 8 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ కుర్మబస్తీ, పోచమ్మబస్తీల్లో నూతన సీసీ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ముందుగా రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులు పూర్తి చేయాలని చెప్పారు. డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి, వివిధ ప్రభుత్వ అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే సోమవారం కుర్మబస్తీ, పోచమ్మబస్తీలో పాదయాత్ర నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు బస్తీల్లో వాటర్‌వర్క్స్ అధికారులు రోడ్డును తవ్వి పైపులైన్ పనులు చేపట్టి ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టకపోవడంతో గుంతలుగా మారిందన్నారు. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే అక్కడే ఉన్న డీఈ ప్రవీణ్‌కు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని చెప్పారు. బోనాల పండుగకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, కొత్త ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అలాగే కలుషిత నీరు లేకుండా స్వచ్ఛమైన నీరు ప్రజలకు సరఫరా చేయాలని అధికారులకు చెప్పారు. వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని బస్తీవాసులు చెప్పడంతో అక్కడే ఉన్న ఏఈ సౌమ్యను ఎక్కడెక్కడ వెలగడం లేదో గమనించి మరమ్మతులు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డా.హేమలత, డీఈ ప్రవీణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, వాటర్‌వర్క్స్ ఏఈ మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డితో భేటీ: కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డిని బర్కత్‌పురలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సనత్‌నగర్ బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, యువ నాయకులు పురురావరెడ్డిలు సోమవారం కలిసి పూల బొకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.– బేగంపేట్

అమ్మవారికి పసుపు, కుంకుమలు

కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. వేడుకల తొలిరోజున అమ్మవారికి శాస్త్రోక్తంగా ఒడిబియ్యం పోస్తూ.. కల్యాణం చీరతో పాటు పసుపు కుంకుమలను సమర్పించుకున్నారు. గత దశాబ్ద కాలానికి పైగా ప్రతి యేటా ఎన్.శేషుకుమారి ఎల్లమ్మ అమ్మవారికి ఒడిబియ్యంతో పాటు చీర, పసుపు కుంకుమలు సమర్పించుకుంటున్నారు. – అమీర్‌పేట్, జూలై 8

చేనేత కళాకారులను ప్రోత్సహించాలి

వెంగళరావునగర్, జూలై 8: శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనను యూట్యూబర్, ఫన్ బకెట్ ఫేమ్ నాగభార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు. నేటికి వీటికి వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువత కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. చేనేత వస్త్రాలను మరింత ఆదరించాలన్నారు. నిర్వాహకుడు జయేశ్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 14 వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

పైపులైన్ పనులు పరిశీలన

ముషీరాబాద్ డివిజన్ ఫకీరువాడ – పద్మరావునగర్ మార్గంలో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ ఎం.సుప్రియాగౌడ్ పరిశీలించారు. పనులు చేపడుతున్న తీరును వాకబు చేసిన ఆమె వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బీజేపీ నాయకుడు ఎం.నవీన్‌గౌడ్, సత్యనారాయణ, రమేవ, వెంకటేశ్, పద్మ పాల్గొన్నారు. - ముషీరాబాద్

'కొన్ని ఊసులు ఇంకొన్ని ఊహలు'

'కొన్ని ఊసులు ఇంకొన్ని ఊహలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి, ఏనుగు నరసింహా రెడ్డి

రవీంద్రభారతి, జూలై 8 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ , కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సాహితీవేత్త డా.వోలేటి పార్వతీశం రచించిన 'కొన్ని ఊసు లు ఇంకొన్ని ఊహలు' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కె.వి. రమణాచారి, విశిష్ట అతిథిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, నగ్నముని విచ్చేశారు. పుస్తకాన్ని ఆవిష్కరించి దూరదర్శన్ పూర్వ ప్రయోక్త ప్రేమామాన్విికి బహూకరించారు. సభకు ముందు గాయని సురేఖమూర్తి, దివాకర్ల లలిత సంగీత విభావరి వీక్షకులను ఆకట్టుకున్నది. రచయిత్రి శైలజమిత్ర, నగ్నముని, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కార్యదర్శి ముద్దాళి రఘురామ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL.SENIOR CIVIL JUDGE, RANGA REDDY, AT: L.B NAGAR
I.A.No. 1073 of 2018
In
O.S.No. 1837OF 2018
Between:
Smt.D.Saritha Magji ...Petitioner/Plaintiff
AND
Sri.Suraj Dev Rao @ Surender Chavan & Others ...Respondents/Defendants
To,
Sri.S.ManmohanRao, S/o. Late. S.Lakshmi Narayana, R/o. 3-2-35, Avulamanda, R.P. Road, Secunderabad, T.S.
(Respondent No. 9/Defendant No.9)
Please take notice that the Petitioner/Plaintiff has filed the above suit for Partition, Separate Possession and Declaration and filed the above I.A.No. 1073 of 2018 seeking interim orders, wherein you being the respondent No.9 in the above I.A.No. 1073 of 2018, the Hon'ble Court pleased to order notice to you in the above I.A through this publication and posted the above case to 12-07-2024 for your appearance at 10.30 am. If you fail to attend before the above Hon'ble Court in the above case in person or through your counsel on the said date and time, then the matter will be decided in your absence.
(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/s. N.LALITHA REDDY, TS/3325/99
V. Neeraja,
Advocates,
#2-2-72, Upper Pally, RajenderNagar
(M),R.R.Dist. **Cell: 9247817735**

IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT : HYDERABAD
CRL.P No.12215/2023
Between:
Sri J. Lokesh Reddy, S/o. J. Sathi Reddy
Age about 29 Years, Occ: Business
R/o. 354/3 Keesara, Medchal Malkajgiri Dist., **...Petitioner**
And
1.**The State of Telangana**
Rep by its Public Prosecutor High Court of Judicature at Hyderabad
For the State of Telangana.
2. **Smt. M Swaroopa,** D/o. M. Ram Prasad
Age 53 Years, Occ: Housewife
R/o. Qtr No. 6-13-28, Padma Rao Nagar, Secunderabad ...Respondents
NOTICE THROUGH PUBLICATION
To,
Smt. M. Swaroopa, D/o. M. Ram Prasad
Age 53 Years, Occ: Housewife
R/o. Qtr No. 6-13-28, Padma Rao Nagar, Secunderabad.
Take notice that the above-named petitioner has instituted the above case to quash the proceedings in CC No 839/2023 which is on the file of Honble III Addl Metropolitan Magistrate Malkajgiri against the petitioner herein in the interest of justice.
Whereas it has been shown to the satisfaction of the Hon'ble court that the Respondents in this case are intentionally avoiding to participate in the above case by refusing to take the notice sent through court as well as registered post.
Accordingly, the Respondent No.2 is hereby directed to appear on 30-07-2024 at 10.30 am before the said Hon'ble High court to answer the claim of the petitioner. Failing which the case will be adjudicated in your absence and orders will be passed ex-parte.
(By Order of the Court)
Sd/- S.M SAIFULLAH, Advocate
Flat No.205, Himayath Nagar
Hyderabad-500029
Ph:9030995500

IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD
A. S. No. 253 OF 2024
BETWEEN:
P.Sreedhar & another **..... Appellants/Plaintiffs**
AND
Boyanpally Shyam Kumar & another **... Respondents/Defendants**
To
Boyanpally Shyam Kumar, S/o Venu Gopal Rao, Aged : 40 years, Occ: Service & Business, R/o H.No.1-20-40/113, Road No.19, West Venkatapuram, Thirumalgherry, Secunderabad – 500015 (Respondent / Defendant No.1)
Please take notice that the above Appeal Suit was filed by the Appellants/Plaintiffs aggrieved by the Judgment and Decree dated: 20-12-2023 passed in O.S.No.492 of 2022 (Old O.S No. 105 of 2019) on the file of the II Addl. District & Sessions Judge, Medchal-Malkajgiri District, At: Medchal. That on 08-07-2024, the said Appeal Suit is posted for your appearance on 31-07-2024 at 10.30 A.M.
Please make it convenient to attend the above Court on the time and date mentioned herein above in the above Appeal Suit either in person or through Advocate, otherwise the matter will be heard and decided in your absence.
// BY ORDER OF THE COURT//
Sd/-
(G RAGHUPATHI REDDY)
B.A., L.L.B., ADVOCATE
2-2-161/68, Madura Nagar,
Macha Bollaram, Hyderabad-10.
Cell No.9014666699